రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

- దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి

హుజూరాబాద్: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం మండలంలోని కనుకులగిద్దె గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు హాజరై మాట్లాడారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పక్కాగా రికార్డు చేయాలన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కనుకుల గిద్దె గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు, అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. దరఖాస్తులకు రశీదులు ఇవ్వాలని ఆదేశించారు. సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను పరిశీలించారు. సమస్యల వారీగా అర్జీలను విభజించాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రమేష్‌బాబు, తహసిల్దార్ కనకయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ పమేలా సత్పతి

చిగురుమామిడి: రైతులు భూ సమస్యలపై సరైన పత్రాలతో దరఖాస్తులు చేసుకుంటే రెండు నెలల్లో పరిష్కరిస్తామని తహసీల్దార్ ఎం రమేశ్ తెలిపారు. మండలంలోని చిన్నముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో భూ భారతి సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి 93 అర్జీలను స్వీకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో నాయాబ్ తహసీల్దార్ స్వరూపరెడ్డి, ఆర్ఐలు అరుణ్‌కుమార్, తారాదేవి సిబ్బంది పాల్గొన్నారు.


జమ్మికుంట: భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నల్ల వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని తనుగుల గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో మాట్లాడారు. వివిధ భూ సమస్యలపై వంద వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు సత్యనారాయణ, శంకర్, ఎంపీఎస్‌వో, సర్వేయర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఇల్లందకుంట: రాచపల్లిలో తహసీల్దార్ రాణికి దరఖాస్తులు అందజేస్తున్న రైతులు


జమ్మికుంటలో తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, సిబ్బంది

శంకరపట్నం: మండలంలోని అర్కండ్ల, ధర్మారం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని తహసీల్దార్ సురేఖ తెలిపారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 142 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు.


చిగురుమామిడిలో తహసీల్దార్ రమేశ్

ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లి గ్రామంలో తహసీల్దార్ రాణి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 61 మంది రైతులు దరఖాస్తులు అందజేశారని సదస్సులను రైతులు సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఆర్ఐ. నాగరాజు, మాజీ సర్పంచ్ రాజకుమార్, నాయబ్ తహసీల్దార్ మన్‌ప్రీత్‌సింగ్ పాల్గొన్నారు.



జమ్మికుంట: మున్సిపల్ పరిధి జమ్మికుంట– కోరపల్లి రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ మొక్కలు ఏపుగా పెరిగాయి. కొమ్మలు ట్రాన్స్‌ఫార్మర్‌ను కమ్మేస్తుండటంతో వర్షాకాలంలో ప్రమాదం పొంచి ఉంది, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న మొక్కలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఆనంద్, జమ్మికుంట టౌన్ ఏఈ, సెల్ నం : 94408 11455

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

క్లుప్తంగా

ప్రత్యేక పారిశుధ్య పనులు


పనులు చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

హుజూరాబాద్: పర్యావరణ అనుకూల నగరాలుగా అభివృద్ధి చేసే వందరోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణంలోని 16, 17వ వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య తెలిపారు. వార్డుల్లో తిరుగుతూ ప్రధాన రోడ్ల పక్కన పిచ్చి మొక్కలు తొలగించడంతోపాటు డ్రైనేజీలను పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేశారు. పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ సుధాకర్, జూనియర్ సహాయకులు రవీందర్, రాజయ్య, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వినయ్, వార్డు అధికారులున్నారు.

కమిషనర్‌కు వినతి


కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమ్మయ్యకు సేవ్ ది ట్రీస్ సంస్థ సభ్యులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన చెట్ల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని, కాలనీల్లో సీసీరోడ్ల చివరన మొక్కలు నాటేందుకు డ్రిల్లింగ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సాదుల రవీంద్రబాబు, మాటూరి అనిల్, మక్కపల్లి రమేస్, కుడికాల ప్రభాకర్, ప్రకాష్, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక నిర్మాణ పనులు ప్రారంభం


పనులు పరిశీలిస్తున్న వొడితెల ప్రణవ్

హుజూరాబాద్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణ పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ప్రారంభించారు. గ్రామంలో శ్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఇటీవల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా సొంత డబ్బులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. హామీ మేకు శ్మశాన వాటిక నిర్మాణంలో భాగంగా మొదటగా రోడ్డు పనులు చేపట్టారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

గంగాధర: మండలంలోని మధురానగర్ చౌరస్తాలో తూడి లచ్చన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. పది రోజుల పాటు నిర్వహించే పోటీల్లో 8 జట్లు పాల్గొంటాయని నిర్వాహకుడు ఠాగూర్ తెలిపారు. పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నజీర్, మాజీ ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, నాయకులు పడాల రాజన్న, శ్రీనివాస్, హరిపటేల్, ప్రదీప్, కట్ల శ్రీనివాస్, కిష్మత్, కోచ్ గంట విజయ్, నరేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

పంటల మార్పిడి పాటించాలి

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: రైతులు సాగులో పంటల మార్పిడిని పాటిస్తే అధిక దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. వానాకాలం సాగుకు సంబంధించి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పారువెల్లలో బుధవారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అనంతరం రైతులకు వరి, పెసర విత్తన బ్యాగులు అందజేశారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఉషారాణి, శ్రావణి, మధుకర్‌రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాగ్యలక్ష్మి, ఏవో కిరణ్మయి, పశువైద్యాధికారి సురేందర్‌రెడ్డి, ఏఈవో అనూష పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. గన్నేరువరంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామానుజాచారి, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, పీడీ గంగాధర్, ఏఈ మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

ధరణితో భూ ఆక్రమణలు

తిమ్మాపూర్: మండలంలోని పొరండ్ల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ధరణిని అవకాశంగా తీసుకుని కొందరు భూ ఆక్రమణలకు పాల్పడగా, మరికొందరు అక్రమ భూ బదలాయింపులు చేశారని, భూ వివాదాలు హత్యల వరకూ దారితీశాయని అన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఉప తహసీల్దార్ రాకేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్, గద్దపాక, కన్నాపూర్ గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వమించారు. సాగులో సమస్యలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి రైతులకు వివరించారు. కార్యక్రమంలో డా.సునీత, శ్రీకాంత్, జె. విజయ్, ఎ.ప్రవాంతి, జి. వెంకటేశ్, రాజ్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ విధానంపై ..

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్, ముదిమాణిక్యం గ్రామాల్లో ఆధునిక వ్యవసాయ విధానంపై శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారని మండల వ్యవసాయాధికారి రాజులు నాయుడు బుధవారం ప్రకటనలో తెలిపారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతువేదికల్లో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థల నుంచి శాస్త్రవేత్తలు హాజరవుతారని, రైతులు తప్పనిసరిగా అవగాహన కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

పోచమ్మ బోనాలు

గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లెలో బుధవారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా గ్రామ వీధుల ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



మద్యానికి బానిసై వ్యక్తి మృతి


కుమార్ (ఫైల్)

ఇల్లందకుంట: మద్యానికి బానిసై యువకుడి మృతిచెందిన సంఘటనలో మండలంలోని రాచపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన బొజ్జపల్లి కుమార్ (26) ఏ పని చేయకుండా తిరుగుతుండేవాడు. కుమార్ వేధింపులు భరించలేక పెళ్లయిన కొన్నేళ్లకే భార్య పుట్టింటికి వెళ్లింది. వీరికి ఒక పాప, రోజు మద్యం తాగి ఇంటికి వచ్చి తల్లిని కొట్టేవాడు. కొడుకు బాధలు భరించలేక కన్నతల్లి కూడా ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో ఒంటరిగానే ఇంట్లో ఉంటున్నాడు. ఇంట్లో మృతిచెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి తల్లి లచ్చమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో గూడ్స్‌ట్రాలీ, కారు ఢీకొన్న సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాలు... రాయికల్ గ్రామానికి చెందిన భూక్య ప్రశాంత్(26), సింగాపూర్‌కు చెందిన నీరటి త్రిశూల్(29), అక్కన్నపేటకు చెందిన కాన్హోత్ జయంత్‌కుమార్(28) కారులో హుజూరాబాద్‌కు వెళ్తుండగా ఏలూరు నుంచి కరీంనగర్ వైపు వస్తున్న ట్రాలీ ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. కారులోని ముగ్గురికి గాయాలు కాగా 108లో హుజూరాబాద్‌కు తరలించారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత



మానకొండూర్: మండల కేంద్రంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటిని పోలీసు బందోబస్తు మధ్య బుధవారం గ్రామ పంచాయతీ అధికారులు కూల్చివేశారు. అనుమతి లేకుండా ఓ మహిళ ఇంటి నిర్మాణం చేపట్టిందని గ్రామానికి చెందిన కొందరు కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులకు విషయం వివరించి, మహిళకు నోటీసులు ఇచ్చారు. అయినా ఇంటి నిర్మాణ పనులు ఆపకపోవడంతో పోలీసు బందోబస్తు మధ్య జేసీబీతో కూల్చివేయించారు. అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అనుమతి పొందాకే నిర్మాణ పనులు చేపట్టాలని మండల పంచాయతీ అధికారి కిరణ్ సూచించారు.

భూమిపూజ


భూమిపూజలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల

రామడుగు: మండలంలోని పలు గ్రామాలలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు లబ్ధిదారులు భూమిపూజ చేశారు. రామడుగులో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్ భూమిపూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పిండి సత్యంరెడ్డి, నాయకులు వెన్న రాజమల్లయ్య, బొమ్మరవేని తిరుపతి, శ్రీనివాస్, కాడె శంకర్, వంజాల శ్రీనివాస్‌గౌడ్, కర్ణ శ్రీనివాస్, పొన్నం మల్లేశం, జవ్వాజీ అజయ్ పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు


మాట్లాడుతున్న కంది తిరుపతిరెడ్డి

చిగురుమామిడి: ప్రభుత్వం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం చిగురుమామిడి రైతువేదికలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. నాణ్యతా ప్రమాణాలతో ఇళ్లు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ మహిళా జిల్లా కార్యదర్శి ఓరుగంటి భారతిదేవి, మండల అధ్యక్షురాలు పోలు స్వప్న, సింగిల్‌విండో డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం


ప్రొసీడింగ్స్ అందజేస్తున్న అధికారులు

సైదాపూర్: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సైదాపూర్ ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేదల సొంతింటి కల నెరవేరుతుందని, గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పండుగ వాతావరణంలో జరుగుతోందన్నారు. ప్రజాపాలనలో అర్హులకు ఇళ్లు మంజూరవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎల్ఎస్‌సీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో యాదగిరి, తహసీల్దార్ శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, రాఘవులు, రోహిత్, రవీందర్, మల్లయ్య, కొండాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్లమ్మతల్లి ఆలయంలో చోరీ


ఆలయం వద్ద విచారణ చేస్తున్న పోలీసులు

చిగురుమామిడి: మండలంలోని రేకొండ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అమ్మవారి విగ్రహానికి అమర్చిన వెండి, బంగారు నగలు, హుండీని పగులగొట్టి అందులో నగదును తస్కరించారు. గౌడ సంఘం నాయకుల ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారు. దొంగలను పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

పూరీ కుర్మాలో ఈగ

- నగరంలోని ఓ హోటల్ నిర్వాకం
- పేపర్‌లో వేయించండని బల్దియా అధికారి సలహా

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలోని హోటళ్లలో శుభ్రత, ఆహార పదార్థాల్లో నాణ్యత ఎండమావే అని మరోసారి తేలింది. బస్‌స్టేషన్ సమీపంలో ఉన్న ఓ హోటల్‌లో టిఫిన్‌లో ఈగలు రావడంతో మరోసారి హోటళ్లలో సుచి, శుభ్రతపై చర్చ మొదలైంది. బుధవారం నగరంలోని భగత్‌నగర్‌కు చెందిన భాస్కర్, శ్రీనులు ఉదయం ఆ హోటల్‌లోని ఏసీ సెక్షన్‌కు టిఫిన్ చేసేందుకు వెళ్లారు. పూరీ ఆర్డర్ ఇవ్వగా, తెచ్చిన పూరీ కుర్మాలో చనిపోయిన ఈగలు దర్శనమివ్వడంతో వారు ఖంగుతిన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఈగే కదా అంటూ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. టిఫిన్‌లో ఈగలు రావడంతో సదరు వినియోగదారులు నగరపాలక సంస్థకు చెందిన ఓ ఉన్నతాధికారికి ఫోన్‌లో ఫిర్యాదు చేశారు.


పూరీ కుర్మాలో వచ్చిన ఈగ

ఈగ వచ్చిందని పేపర్‌లో వేయించండి..

వెంటనే స్పందించి హోటల్‌పై చర్య తీసుకోవాల్సిన ఉన్నతాధికారి 'ఈగ వచ్చిందని పేపర్‌లో వేయించండి' అంటూ ఓ వెటకారపు సలహా ఇచ్చినట్లు బాధితులు ఆరోపించారు. హోటల్‌పై స్పందించని నగర పాలక సంస్థ అధికారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

సమాచారం

జూలై 6న తెలుగు పద్య పఠన పోటీలు

కరీంనగర్‌కల్చరల్: తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో జూలై 6న నిర్వహిస్తున్న తెలుగు పద్య పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి బుర్ర మధుసూదన్‌రెడ్డి, బొమ్మకంటి కిషన్, అనుముల దయాకర్ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి వరకు చదువుతున్న బాలలు జూనియర్ విభాగంగా, ఇంటర్ ఆపై చదువుతున్న యువత సీనియర్ విభాగంగా విభజించి పోటీలు నిర్వహిస్తామని అన్నారు. పిల్లలు, యువతలో తెలుగు భాష పద్యాలపై ఆసక్తి పెంచేందుకు నిర్వహిస్తున్న పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన పిల్లలు, యువత ఈనెల 5వ తేదీ లోగా 9494680785, 7780659809 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

తాళం వేసిన ఇళ్లలో చోరీ

గంగాధర: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో తాళం వేసిన ఇళ్లల్లో చోరీ జరిగిందని పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన గడ్డం వీరారెడ్డి కుటుంబం మే 31న ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. మంగళవారం సాయంత్రం ఇంటి తాళం పగలగొట్టి ఉండటం చూసిన చుట్టుపక్కల వారు వీరారెడ్డికి సమాచారం ఇచ్చారు. ఇంట్లోని రూ.రెండు లక్షలను ఎత్తుకుపోయారు. ఇదే ఇంటికి సమీపంలోని కనకట్ల ఎల్లవ్వ ఇంట్లోకి చొరబడిన దొంగలు నాలుగు వేలు విలువ చేసే ఇత్తడి బిందెలు, బియ్యం బస్తాలు దోచుకెళ్లారు. బాధితుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వంశీకృష్ణ వివరించారు.

సెల్‌ఫోన్ అప్పగింత

కరీంనగర్‌రూరల్: సంవత్సరం కింద సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ రికవరీ చేసి బాధితుడికి కరీంనగర్‌రూరల్ పోలీసులు బుధవారం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. తీగలగుట్టపల్లికాటా అజయ్‌కి చెందిన సెల్‌ఫోన్ జూన్ 2024లో పోగొట్టుకోగా కరీంనగర్‌రూరల్ పోలీసులు విచారణ నిర్వహించి ఆ మొబైల్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి రికవరీ చేసి సంబంధిత వ్యక్తికి బుధవారం అందజేసినట్లు సీఐ ఏ.నిరంజన్‌రెడ్డి తెలిపారు. సెల్‌ఫోన్ రికవరీకి కృషి చేసిన కానిస్టేబల్ విశ్వతేజాను సీఐ అభినందించారు.


సుడా చైర్మన్‌ను కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు

కరీంనగర్‌స్పోర్ట్స్: శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిని బుధవారం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. నరేందర్‌రెడ్డి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయ ప్రతినిధులు అంతడుపుల శ్రీనివాస్, కొమురోజు కృష్ణ, మూల మహేందర్ రెడ్డి, కట్ట సంతోష్, కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి కంపెల్లి కీర్తి, కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షుడు దండి రవీందర్, మాజీ సర్పంచ్ మేడి అంజన్న, కుర్ర శశి పాల్గొన్నారు.

కార్పొరేషన్ డివిజన్ల డీలిమిటేషన్‌పై సందేహాలు

కరీంనగర్ టౌన్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల డీలిమిటేషన్‌పై అనేక సందేహాలు ఉన్నాయని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో లోగోడ ఉన్న 60 డివిజన్లను 66 డివిజన్లుగా విభజిస్తూ రూపొందించిన ముసాయిదాపై అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఇంటి నంబర్లు, హద్దులు ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారో అర్థం కాకుండా గందరగోళంగా ఉందన్నారు. మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితాపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని నగర ప్రజలందరికీ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదం ఒకరి మృతి


రవీందర్ (ఫైల్)

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్‌లో మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు రాజీవ్ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, ఇద్దరు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వస్తున్న ఫార్చ్యూనర్ కారు, యాక్టివాపై ప్రయాణిస్తున్న మోతుకూరి రవీందర్, వేనంక నరేశ్, బేతి వినయ్ కిరణ్‌రెడ్డిలను ఢీకొట్టింది. ఈ ఘటనలో మోతుకూరి రవీందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. వేనంక నరేష్, బేతి వినయ్ కిరణ్ రెడ్డి గాయపడ్డారు. వారిని వెంటనే చికిత్స కోసం కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు.

సాక్షి
దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా:
9951602934, 9951602933, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
ఏజెన్సీ/పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కరీంనగర్ : శ్రావణ్, Aco - 9948820305
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రాములు - 9160083195
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899